


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

24 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం

## రాష్ట్ర ప్రభుత్వం చేయాలి

జెవివి డిమాండ్



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 23:-** మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పది ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ వారోత్సవాలలో భాగంగా జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర పిలుపుమేరకు మిర్యాలగూడలోని మైనారిటీ గురుకుల కళాశాలలో ఆదివారం సమాజ అభివృద్ధిలో సైన్స్ యొక్క పాత్ర గురించి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్రెడ్డి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులలో ఉన్న భయాలు మూఢనమ్మకాలను తొలగించుటకు సైన్స్ ప్రదర్శన ఏర్పాటు చేసి మాట్లాడుతూ మానవాళి జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని ఎన్నో యుగాల నుంచి వస్తున్న మార్పులు అన్నిటికీ కూడా సైన్సే కారణమని విద్యార్థులకు తెలిపారు.డార్విన్ జీవపరిణామ సిద్ధాంత ఆవశ్యకతను తెలుపుతూ జీవం ఎన్నో ఏళ్ల కిందట ఏర్పడిందని అది తదనంతరం పరిణామం చెందుతూ ఈ విధంగా మానవుని రూపంలో, మిగతా జీవులలో కూడా క్రమేపి పరిణామం చెందుతూ ఉన్నత క్రమానికి చేరుకున్నదన్నారు. డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం సైన్స్ ఇచ్చిన ఒక విప్లవమని తెలిపారు.ప్రతి రంగంలో సైన్స్ పాత్ర ఎంతో గొప్పదని దానిని వినియోగించుకొని విద్యార్థులు సైన్స్ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని నల్లగొండ జిల్లా జెవివి అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్రెడ్డి తెలిపారు.భారత రాజ్యాంగ ప్రకారం మానవత విలువలు పెంపొందించడానికి మూఢనమ్మకాల వ్యతిరేక చట్టం చేయడమే ఏకైక మార్గమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయాలని జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జెవివి జిల్లా కార్యదర్శి గంగాధరి భద్రయ్య , కళాశాల ఇంచార్జ్ నాగకళ్యాణి, కోటేశ్వరి విద్యార్థినిలు పాల్గొన్నారు.మూఢ నమ్మకాలను తొలగించుటకు విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారు.

## విద్యార్థులు నవ సమాజ

# నిర్మాతలుగా ఎదగాలి

### హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 23:-** విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి నవసమాజ నిర్మాతలుగా ఎదగాలని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డలోని కైరలి స్కూల్ లో 2015 - 2021 వరకు పదో తరగతి ఉత్తీర్ణులైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హమీద్ షేక్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులను సమీకృతం చేసి కార్యక్రమాన్ని నిర్వహించిన కరస్పాండెంట్ షేక్ అహ్మద్, పూర్వ ఉపాధ్యాయుడు, ఆర్గనైజర్ బాబా షర్ఫోద్దీన్ లను హమీద్ షేక్ అభినందించారు. సమ్మేళనం ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం మరింత పెంపొందుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి బాధ్యతాయుత భావి పౌరులని అభివర్ణించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను, ఆపదలో సాయం చేసిన ఆపన్నులను ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దన్నారు. కైరలి స్కూల్ లో చదువుకున్న విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ మెరుగైన ఫలితాలను కనబరుస్తున్నారన్నారు. నాణ్యమైన విద్యకు కైరలి స్కూల్ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అభివర్ణించారు. విద్యార్థులను వారి టీచర్స్ విద్యతో పాటు క్రీడల్లోనూ మెరికల్లా తీర్చి దిద్దుతున్నారని ప్రశంసించారు. రానున్న రోజుల్లోనూ కైరలి స్కూల్ విద్యార్థులు మరెన్నో విజయాలను సాధించాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు. సమ్మేళనంలో జనమైత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, కైరలి స్కూల్ టీచర్స్ రహీమున్నీసా, రేష్మా, నసీమున్నీసా, బీపాషా, సంధ్యా పాల్గొన్నారు.




## మూల నివాసి బహుజన సమాజ్ జోడో యాత్రను

# విజయవంతం చేయండి

బిఎంపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 23:-** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రాం ఆదేశాల పిలుపు మేరకు 2025 ఏప్రిల్ 9న, జైల్ భరోసా ఆందోళన కార్యక్రమంను దేశంలోని 500 భారత్ ముక్తి మోర్చా కార్యాలయం ముందు ధర్నా ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించాలని అలాగే 2025 జూలై 1న, దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలలో భారత్ ముక్తి మోర్చా,రాష్ట్రీయ పిచ్చాడ వర్గ్ మోర్చా, బహుజన క్రాంతి మోర్చా,రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో భారత్ బందును విజయవంతంగా నిర్వహించాలనే ఆదేశాలతో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు ఆవరణలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం కరపత్రాలను బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంఘం నాయకులు, ప్రజలతో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రంగా వ్యతిరేకిస్తూ పలు అంశాలను వివరించారు. దేశవ్యాప్తంగా ఎన్నికల విధానం ఈవీఎం ఓటింగ్ నిర్వహించడం వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయని దాని మూలంగా రాజ్యాధికారం అసమర్థుల చేతుల్లోకి పోతున్నదని దాని మూలంగా బహుజనుల అసమానతలకు కారణమవుతున్నాయని పరిశీలించి జాతీయ ఎన్నికల కమిషన్ వెంటనే ఈవీఎంలు కాకుండా పాత పద్ధతి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు మోహసిన్, తెలంగాణ రాష్ట్ర కమ్మరి సంఘం అధ్యక్షుడు వీరాపురి రామకృష్ణ, మిర్యాలగూడ నియోజకవర్గం కుమ్మరి సంఘం అధ్యక్షుడు మల్లికంటి వెంకటయ్య, తెలంగాణ బీసీ రాజ్యాధికార సమితి కార్యదర్శి, బీసీ జేఏసి కో- కన్వీనర్ దాసరాజు జయరాజు, టిడిపి నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి చిట్యాల సైదయ్య, రజక సంఘం సభ్యులు సుధాకర పాల్గొన్నారు.




## అంజనపల్లి జానయ్య అడుగుజాడల్లో పయనిద్దాం

# టోల్ గేట్ వారి నిర్లక్ష్య వైఖరికి నిరసనగా 24న ధర్నాలో పాల్గొనండి

### సిపిఐ శ్రేణులకు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**నేరేడుచర్ల నవభూమి** చిల్లేపల్లి టోల్ గేట్ యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రేపు టోల్ గెట్ వద్ద జరగనున్న అఖిలపక్ష ధర్నా లో సిపిఐ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.టోల్ గేట్లు పాయింటు మొదలుకొని 20 కిలోమీటర్ల వరకు ఉన్న అన్ని రకాల ఫోర్ వీలర్లకు ఉచిత ప్రయాణ సౌకర్యం గతంలో కల్పించినట్టుగానే ఇప్పుడు కూడా కల్పించాలని గతంలో సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రకాల ధర్నాలు, రాస్తారోకోలు వినతి పత్రాలు అధికారులకు సమర్పించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం ప్రజలకు లభించలేదని, ఎందుకు యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తుందో పాత్రికేయుల సాక్షిగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ప్రజల అభీష్టానికి తలవంచాల్సిందేనని,మొండి వైఖరితో వ్యవహరించిన వారికి ఎలా బుద్ధి చెప్పాలో ప్రజలకు తెలుసని, ప్రజా ఉద్యమాలన్నీ కూడా విజయవంతంగా ముగిశాయి అనే విషయాన్ని పాలకులు గ్రహించాలని ఆయన హితవు పలికారు.అరగంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సోమ గాని వెంకటేశ్వర్లు రేఖ ఉపేందర్ కొండ అంజయ్య ఉన్నారు

# 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

### ఇంచార్జ్ తాసిల్దార్‌కి వినతి పత్రాన్ని అందిస్తున్న సిపిఎం నాయకులు

**భూదాన్ పోచంపల్లి** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శుక్రవారం సిపిఎం మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వాసుపత్రిని ఏర్పాటు చేయాలని ఇన్చార్జి తహసిల్దార్ నాగేశ్వరరావుకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్యదర్శిలు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ సుమారు 50 వేల పైగా జనాభా కలిగిన మండలంలో ఆరు పడకల ఆసుపత్రి ఉండడం ఎంతవరకు సభవని వారు ప్రశ్నించారు. అనారోగ్యం ఎంతోమంది పేదవారు ఇబ్బందులు ఎదుర్కొంటూ అటు హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. మండలంలోని ప్రజలందరికీ 24 గంటల వైద్య సదుపాయాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందుబాటులో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు ,కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య ,వడ్డేపల్లి యాదగిరి ,జంగారెడ్డి, రాజు తదితరులు ఉన్నారు.



# అంజనపల్లి జానయ్య అడుగుజాడల్లో పయనిద్దాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 23 (నవభూమి)** అంజన పల్లి జానయ్య జీవితం స్ఫూర్తిదాయకంమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఆదివారంసూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం చెట్ల ముకుందాపురం గ్రామంలో నిర్వహించిన సిపిఎం సీనియర్ నాయకులు అంజనపల్లి జానయ్య సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక పోరాటాలకు త్యాగాలకు నిలయమైన చెట్ల ముకుందాపురం గ్రామంలో సామాన్య వ్యవసాయ కార్మిక కుటుంబంలో పుట్టిన అంజన పల్లి జానయ్య తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసంపని చేసినగొప్ప నేత అని అన్నారు.చదువు తక్కువగా ఉన్నపార్టీ నిర్ణయాలను,విధానాలనుతూచా తప్పకుండాఅమలు చేశారని అన్నారు.ఎన్ని నిర్బంధాలు వచ్చిన, ఆటంకాలు వచ్చిన నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారని అన్నారు. చెట్ల ముకుందాపురం గ్రామంలో శత్రువుల దాడులను ఎదుర్కొని గ్రామంలో ఎర్ర జెండాను నిలబెట్టడంలో అంజన పల్లి కుటుంబం నిర్వహించినప్రముఖ పాత్ర పోషించారనిగుర్తు చేశారు.పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సిపిఎం వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడినత్యాగశీలి అంజన పల్లి జానయ్య అన్నారు. అంజన పెల్లి జానయ్య భార్య పిచ్చమ్మ వ్యవసాయ కార్మిక సంఘంలో, మహిళా సంఘంలో పనిచేశారని చెట్ల ముకుందాపురం గ్రామం నుండి ఒక పర్యాయం ఎంపీటీసీగా, మూడుసార్లు కొక్కిరేణి సొసైటీకి సింగిల్ విండో డైరెక్టర్ గా గెలిసి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిందన్నారు. 8 మంది ఆడపిల్లలను కనీ వారికి విద్యాబుద్ధులు నేర్పి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడంలో అంజన పెల్లి జానయ్య, పిచ్చమ్మల పాత్ర గొప్పదన్నారు. నీతి, నిజాయితీగా పనిచేస్తూగ్రామంలో వచ్చినప్రజా సమస్యలనునిక్కచ్చిగా మాట్లాడివాటిని సామరస్యంగాపరిష్కరించడంలో అంజన పల్లి జానయ్య, పిచ్చమ్మ కృషి మరువలేనిదని అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లోతాను నమ్మిన సిద్ధాంతానికినిలబడి కడదాకా కమ్యూనిస్టు యోధుడుగానిలబడిఆ గ్రామ ప్రజల మనసులను చురగున్నమంచి వ్యక్తిత్వం కలిగిన మహనీయుడు జానయ్య అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎర్ర జెండా వారసత్వాన్ని కొనసాగించాలనిపిలుపునిచ్చారు.ఈ సంతాప సభలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా కట్టుకున్నాయి. సిపిఎం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినఈ సంతాప సభలోసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులునెమ్మది వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,మట్టి పెల్లి సైదులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, వట్టపు సైదులు, మిట్ట గనుకుల ముత్యాలు, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ మునగాల మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులుబి.రాంబాబు, సిపిఎం పార్టీ మండల నాయకులు రణపంగా కృష్ణ, మడ్డి అంజి బాబు, కొండమీది రాములు, గుర్రం గోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, నందిగామ సైదులు, కట్టెల విజయ్ కుమార్, ధనియాకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ స్వర్ణ విమాన గోపురాన్ని స్వామికి అంకితం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**యాదగిరిగుట్ట(నవభూమి) :** శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని ప్రధాన ఆలయ స్వర్ణ విమాన గోపురం ప్రారంభోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 11: 36 గంటలకు మూల నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి స్వర్ణ దివ్య విమాన గోపురాన్ని స్వామి వారికి అంకితం చేశారు. దేశంలోనే అత్యంత ఎత్తయిన స్వర్ణ విమాన గోపురంగా రికార్డులకెక్కింది. అంతకుముందు యదాద్రి ఉత్తర రాజగోపురం నుండి ప్రధాన ఆలయంలోకి సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రవేశించారు.

# భారతదేశ స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే మహారాజ్

### బిసి నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి:-** సంఘ సంస్కర్త, స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే మహారాజ్ 149వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబ మహారాష్ట్రలోని సామాన్య కులవృత్తి చేసుకునే రజక కులంలో పుట్టి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గ్రామాలలో ప్రజలను చైతన్యం చెస్తూ, పరిశుభ్రత గురించి బోధించేవారు. బోధించడమే కాకుండా ఆయన వెళ్లిన ప్రతి గ్రామంలో ఆ ఊరిలోకి ప్రవేశించగానే తన దగ్గర ఉన్న చీపురుతో మురికి వాడలు శుభ్రం చేసేవారు. దేశ స్వచ్ఛ భారత్ పితామహుడు అనే పేరు ఆయనకు ఉంది. మనుషుల్లో పేదరికం అసమానతలు పోవాలంటే అది చదువు ద్వారానే సాధ్యమని చెప్పి ఊరూరా తిరుగుతూ బిచ్చమెత్తి వచ్చిన డబ్బులతో పాఠశాలలు, వైద్యశాలలు నిర్మించారనీ లింగంగౌడ్ అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్ ,కుమ్మరికుంట్ల సుధాకర్, మహేష్, మదన్ ప్రసాద్, రాకేష్, గణేష్, నవాజ్, శివ, చింటూ, వెంకటేష్, పవన్ ,రమేష్, నరేంద్రచారి పాల్గొన్నారు

# నల్లగొండ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడుగా జగన్ నాయక్



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 23:-** ఈనెల 19, 20న జరిగిన ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 45వ మహాసభలో ఆఫీస్ భేరర్స్ గా 10 మంది, జిల్లా కమిటీ సభ్యులుగా 18 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. మిర్యాలగూడ డివిజన్ నుండి విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ మారుమూల రాఘవపురం గ్రామం నుండి వచ్చి విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోరకై మిర్యాలగూడ టౌన్ కార్యదర్శిగా మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడుగా ఇప్పుడు నల్గొండ జిల్లా కమిటీ సభ్యుడుగా నల్గొండ జిల్లా ఉద్యమాలను ఉధృతం చేయడానికి, ప్రజాతంత్ర బాధ్యులు నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషకరమనీ ముదావత్ జగన్నాయక్ అన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ ప్రాంతం నుండి జిల్లా కమిటీ సభ్యులుగా వీరన్న, సంపత్ నుమాన్ ప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు విద్యారంగా సమస్యలు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8000 కోట్ల పైచిలుకు రూపాయలు విడుదల చేయాలని, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించి వారి ఆకలి తీర్చాలని అదేవిధంగా హాస్టల్ లో ఉన్నటువంటి విద్యార్థులు ఉడికే ఉడకని అన్నం, సాంబార్ తో రోజులు గడుస్తున్న పరిస్థితి కనిపిస్తుందని తక్షణమే వీటన్నిటి సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాల నిర్వహిస్తామని అన్నారు

# స్థానిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల నుండి అత్యధిక సీట్లు సాధించాలి

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 23:-** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులకు జనాభాకు తగ్గట్టు సీట్లు ఇవ్వాలని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కోరారు. సంఘ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్, మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో పోటీ చేసేందుకు రాజకీయ పార్టీలపై వత్తిడి తీసుకురావాలని నాయకులు కోరారు. సంఘ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు. అన్నబిమోజు నాగార్జునచారి, గడగోజు చంద్రశేఖర్, సైదాచారి, గోవర్ధనాచారి, వెంకటాచారి, లక్ష్మణ్, మల్లిఖార్జున, సోమాచారి, ఈశ్వరచారి, దుర్గాప్రసాద్, నాగాచారి, నాగేంద్రచారి, ఎం.వెంకటాచారులు పాల్గొన్నారు.



## ట్రాక్టరును ఢీ కొట్టిన ట్రావెల్ బస్సు: ఒకరు మృతి.. ఇద్దరికి తీవ్ర, 8 మందికి స్వల్ప గాయాలు

**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 23:-** మిర్యాలగూడ మండలం, వాటర్ ట్యాంక్ తండాకు చెందిన నునావత్ సైదా వ్యవసాయ కూలీ, ట్రాక్టర్ డ్రైవర్ అతని జాన్డీర్ ట్రాక్టర్ ట్రాలీలో భార్య మృతురాలు నునావత్ సునీతను వాటర్ ట్యాంకుతండాలో ఎక్కించుకొని సూర్యాపేట జిల్లా జటావత్ తండలో బొడ్రాయి పండుగ సందర్భంగా బంధువుల ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో మిర్యాలగూడ పట్టణం నార్కట్ పల్లి- అద్దంకి స్టేట్ హైవే-2 బై పాస్ లో ఆదివారం తెల్లవారుజామున సుమారు 3.40 గంటలకు మద్రాస్ ఫిల్టర్ కాపీ సమీపంలోని మన్నెం రామకృష్ణారెడ్డి ఖాళి ప్లాట్ వద్దకు వచ్చేసరికి, అదే దిశలో వెనుక నుండి అద్దంకి వైపు వస్తున్న వేగ ట్రావెల్ బస్సు డ్రైవర్ కూరకుల రెడ్డి శేఖర్ బుచ్చిరెడ్డిపాలెం గ్రామం మండల్ తన బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీ కొట్టగా ట్రాక్టర్ ట్రాలీ పల్టీ కొట్టి ట్రాలీలో కూర్చున్న మృతురాలు నూనవత్ సునీత తల పగిలి, చాతి రిబ్స్ కాళ్లకు తీవ్ర గాయాలై ఎముకలు విరిగి అక్కడికక్కడే చనిపోయింది. ట్రాక్టర్ నడుపుతున్న నూనవత్ సైదా తలకు తీవ్రమైన దెబ్బ తగిలి కోమాలోకి వెళ్ళాడు. బస్సులోని ప్యాసిజర్స్ గ్రిద్దలూరు శివరామకృష్ణ రెండు కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. తోటపల్లి నాగచరిత్‌కు ముక్కు, కుడి మోకాలుపై భాగంలో గాయమైంది. ఇంకా బస్సులోని కొంతమందికి గాయాలయ్యాయి. మృతురాలు కూతురు నునావత్ నాగలక్ష్మి ధరఖాస్తు ఇవ్వగా సెక్షన్ కింద 106(1), 125(ఎ) బిఎన్ఎస్‌లో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.










# భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలి



**బీబీనగర్-నవభూమి:** లింగబసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కలెక్టర్ హనుమంతరావు భక్తులకు సూచించారు. శనివారం మండలంలోని పడమటిసోమారంలో వెలసిన లింగబసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఆర్డీవో కృష్ణారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అంతకుముందు ఆలయ ఈవో నరేందర్‌రెడ్డి, ఆలయ ప్రధాన పూ జారి రాంసింగ్ కలెక్టర్, ఆర్డీవోను పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి తోలుకుని వెళ్లారు. వారు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం హోమంలో పాల్గొన్నారు. కలెక్టర్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలకు అన్నిరకాల ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం అగ్నిగుండాలను తిలకించేందుకు రాష్ట్రంనుంచే కాకుండా వివిధ రాష్ట్రాలనుంచి ముఖ్యంగా గిరిజన సామాజికవర్గానికి చెందిన భక్తులు ఎక్కువగా తరలి వచ్చే అవకాశం ఉన్న నేపథ?్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుందన్నారు. ఆయన వెంట ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, ఎండీవో శ్రీనివాస్ రెడ్డి, ఈవో నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెం చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ హనుమంతరావు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం బీబీనగర్ మండలం పడమటి సోమారం ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్ట ర్ తనిఖీచేసి ఉపాధ్యాయులు ఎంత మంది, ఎం దరు సెలవులో వెళ్లారు అని ప్రధానోపాధ్యాయు డు రంగయ్యను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు మొత్తం ఎంత మంది?, హాజరైన వారు ఎంత మంది?, వారికి అందిస్తున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాలను చదివించి సామర్థ్యాన్ని పరీక్షించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ఉత్తీర్ణతశాతం పెరిగేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు చెప్పారు. పోషక విలువలతో కూడిన భోజనం అందించినప్పుడే విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరిగి బాగా చదవగలుగుతారన్నారు. విద్యార్థులకు గణితంలో టేబుల్స్ నేర్పించి డిజిటల్ క్లాసులు, ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

## శ్రీశైలం సొరంగ మార్గం

# ఆలోచన వెనుక అసలు కథ ఇదీ



**నల్లగొండ నవభూమి :** నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా తెలంగాణ ప్రాంతంతో పాటు ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు తగినంత నీటి వనరులు రావడం లేదని విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. దీనిపై అప్పటి ప్రభుత్వాల్లో ప్రతిసారి ప్రతిపక్షం నుంచి సభ్యులు చర్చ చేసేవారు. నాగార్జునసాగర్‌కు ప్రత్యామ్నాయంగా శ్రీశైలం నుంచి నీటిని తీసుకువచ్చే ప్రతిపాదనలపై చర్చించాలని డిమాండ్స్ వెల్లువెత్తాయి. ఈ క్రమంలో 1978లో టి అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెనుకబడిన ప్రాంతాల ఇరిగేషన్ మీద చర్చ జరిగింది. దీంతో ఆనాటి ఇరిగేషన్ మంత్రి సుధాకర్ రావు నేతృత్వంలో శ్రీశైలం నుంచి నీటిని అందించడానికి సాధ్యాసాధ్యాలపై ఒక టెక్నికల్ కమిటీ వేశారు. ఈ టెక్నికల్ కమిటీ సర్వే జరిపిన అనంతరం శ్రీశైలం నుంచి మూడు లక్షల ఎకరాలకు టన్నెల్ ద్వారా నీరు అందించవచ్చని రిపోర్టును ప్రభుత్వానికి అందజేసింది.ఈ రిపోర్టులోనే శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగాన్ని 9 మీటర్ల వ్యాసంతో 45 కిలోమీటర్ల పొడవున 300 నుంచి 500 మీటర్ల దిగువన కొండలలో తవ్వాల్సి వస్తుందని ప్రతిపాదన చేశారు. దీని ఆధారంగానే శ్రీశైలం ఎడమ గట్టు నుండి సొరంగ మార్గం తెరపైకి వచ్చింది.శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా నల్లగొండ జిల్లాకు నీరు శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా నల్లగొండ జిల్లాకు నీరు తీసుకురావడానికి 1979లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. దీనితో నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం అక్కంపల్లి వద్ద సీఎం టంగుటూరి అంజయ్య హెడ్ రెగ్యులేటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే శ్రీశైలం సొరంగం మార్గం తవ్వకం పైన పెద్ద చర్చే జరిగింది. శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా తోవ్వాల్సిన సొరంగం పనులు అంత ఈజీగా కావు అనే విషయం గుర్తించారు. సొరంగ మార్గం ద్వారా నీరు తీసుకోవాలంటే కనీసం 20 సంవత్సరాలు అయినా సమయం తీసుకోవచ్చని ఒక అంచనా వేశారు. అప్పటివరకు నల్గొండ జిల్లాకు సాగు తాగునీటికి ఇబ్బంది ఉంటుందని భావించి తాత్కాలికంగా మరో ప్రతిపాదన తెరపైకి తీసుకువచ్చారు. సొరంగ మార్గం పూర్తయ్యేలోపు నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ నుంచే నీటిని ఎత్తిపోయడంపైన చర్చ చేశారు. అన్యాయంపై జిల్లాలో జల ఉద్యమాలు..ఈ క్రమంలో 1983లో అధికారంలోకి వచ్చిన ఎన్టీ రామారావు ప్రభుత్వం.. సొరంగమైన.. లిఫ్ట్ అయిన.. అక్కంపల్లి కీలకపాయింట్ కావడం వల్ల అక్కంపల్లి నుండి కాలువ తవ్వడానికి అదే ఏడాది మే నెలలో శంకుస్థాపన చేశారు. ఈ సమయంలోనే ఆంధ్రకు నీళ్లు అందించే శ్రీశైలం కుడి గట్టు కాలువతో పాటు నల్గొండ జిల్లాకు సంబంధించిన ఎడమ గట్టు కాలువను కూడా పూర్తి చేస్తానని ఎన్టీ రామారావు ప్రకటించారు. అప్పటికే 1982 జులై 29న రూ. 482 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలన ఉత్తర్వులు ఇచ్చారు. 1983 నుంచి 1989 వరకు రూ. 45 కోట్ల ఖర్చుతో కొంత భూసేకరణతో పాటు కొంత మేర ప్రధాన కాలువ పనులను కూడా చేపట్టారు. ఆ తర్వాత 1994 వరకు పనులు నత్తనడక సాగాయి. దీంతో నల్గొండ జిల్లాలో జరుగుతున్న అన్యాయంపై అప్పటికే జిల్లాలో జల ఉద్యమాలు ఉదృతమయ్యాయి. జలసాధన సమితి పేరుతో దుచ్చెర్ల సత్యనారాయణ తో పాటు ఎంతోమంది ఉద్యమకారులు రోడ్ల పైకి వచ్చారు. ఫ్లోరైడ్ విముక్తి పోరాటం కూడా ఉధృతం అందుకుంది . ప్రభుత్వాలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది.పుట్టంగండి వద్ద ఎత్తిపోతల పథకం తెరపైకి ఈ నేపథ్యంలోనే సొరంగం మార్గం ప్రతిపాదన పక్కనపెట్టి తాత్కాలిక పద్ధతిలో పుట్టంగండి వద్ద ఎత్తిపోతల పథకం తెరపైకి వచ్చింది. సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి నీటిని నాలుగు మోటర్ల ద్వారా పుట్టంగండి సిస్టర్న్‌లోకి ఎత్తిపోసే పథకానికి రూపకల్పన చేశారు. అక్కడినుండి కామన్ పాయింట్ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు ఓపెన్ కెనాల్ ద్వారా నీటిని తరలించేందుకు డిజైన్ చేశారు. 1998-99 సంవత్సరం ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 1260 కోట్లుగా రూపొందించారు. ఇందులో 2003 నాటికి రూ. 562 కోట్లు ఖర్చు చేసి తాత్కాలిక పద్ధతిలో ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేశారు. ప్రధాన డిస్ట్రిబ్యూషన్ కాల్వలు, భూసేకరణ ఇతర పనులు పెండింగ్‌లో ఉన్నాయి. సాగర్ బ్యాక్ వాటర్ నుంచి పుట్టంగండి ఎత్తిపోతల ద్వారా అక్కంపల్లి రిజర్వాయర్‌ను నింపి అక్కడి నుంచి పానగల్ ఉదయం సముద్రం వరకు ప్రధాన కాల్వ ద్వారా నీటిని తరలించారు.